# 3.3 లింగం (Gender)

తెలుగులో లింగబోధకత నామాల(nouns) అర్థాన్ని ఆశ్రయించి ఉంటుంది. తెలుగు నామాలను మహద్వాచకాలు(మనుష్య పుంవాచకాలు), మహతీ వాచకాలు (మనుష్య స్త్రీ వాచకాలు), మహతీతర అమహద్వాచకాలు (మనుష్యేతర వాచకాలు(తిర్యక్కులు, జడవాచకాలు))గా వ్యాకర్తలు విభజించారు. తెలుగు తదితర ద్రావిడ భాషలలో ఉద్దిష్ట అర్థబోధకు ఆయా ప్రత్యయాలు ఆయా నామాలకు ప్రయోగంలో చేరతాయి. తెలుగులో కొన్ని నామాలు ఏ విధమైన లింగ ప్రత్యయాలనీ గ్రహించకుండా పై భేదాలను (మహన్మహతీ,మహతీతరామహత్) వ్యక్తం చేస్తాయి.

## 3.3.1 లింగబోధక ప్రత్యయాల్ని గ్రహించని నామాలు

### 3.3.1.1 మహద్వాచకాలు (Masculine)

తండ్రి(1:311) కొడుకు(1:2173)

### 3.3.1.2 మహతీ వాచకాలు (Feminine)

అమ్మ(1:3561) అత్త(2:10601)

### 3.3.1.3 మహన్మహతీ వాచకాలు

కన్ను(4:609) చెవి(4:1735)

### 3.3.1.4 మహతీతర అమహద్వాచకాలు (Neuter)

కైక కొడుకు అనే అర్థంలో; (పట్టి)

"పరివృతుండై కైక-పట్టిని భరతుఁ"(1:308)

## 3.3.2 లింగబోధక ప్రత్యయాల్ని గ్రహించే నామాలు

### 3.3.2.1 మహద్వాచకాలు (Masculine)

**- ఁడు**

మగడు (5:2720)
తమ్ముఁడు (5:3965)
బిడ్డఁడు (5:4506)
వేఁట-కా- ఁడు(2:1181)
చెలి-కా- ఁడు(3:2874)
చివ్వె-కా- ఁడు(3:6188)

### 3.3.2.2 మహతీ వాచకాలు (Feminine)

| | |
|---|---|
| -అలి | తొయ్యలి(4:173) |
| -అలు | కోడలు(6:4229) |
| -ఆలు | ఇల్లాలు(4:2078) |
| -ఆఁడి | మాయలాఁడి(1:4629) |
| -తె | ఒక్కతె(1:3034) |
| -పోఁడి | ఇగురాకుఁబోడి(3:2901) |
| | చిగురాకుఁబోఁడి(3:6339) |
| | అడపంపుఁబోఁడి(5:1097) |
| -సాని | ఒద్దికసాని(1:1105) |
| | ఏలికసాని(2:604) |
| | దొరసాని(2:637) |

### 3.3.2.3 మహతీతర అమహద్వాచకాలు (Neuter)

| | |
|---|---|
| - ంబు | అందంబు(1:1634) |
| | నెయ్యంబు(2:422) |
| | సేమంబు(1:1723) |
| | లాస్యంబు(1:1712) |

| | |
|---|---|
| -ము | చుట్టము(2:9537) |
| | నెయ్యము(2:9946) |
| | దుండగము(2:10498) |
| -మ్ము | జనమ్ము(3:432) |
| | జతనమ్ము(3:529) |
| | మొగమ్ము(6:4994) |

## 3.4 వచనం (Number)

ఏక, బహు బేధాలతో తెలుగులో వచనం రెండు రకాలు. ఒక వ్యక్తి/వస్తు బోధ ఏకవచనంలోనూ, ఒకటికి మించిన వ్యక్తుల/వస్తువుల బోధ బహువనంలోనూ కలుగుతుంది. నామ,ధాతువులకు ఏకవచనంలో చేరే లింగ ప్రత్యయాల చర్చ 3.3.లో ఉంది. ఇక్కడ బహువచన ప్రత్యయాల చర్చ ఉంది.

## 3.4.1 బహువచన ప్రత్యయం/పదాంశం

శ్రీరామాయణం కావ్యంలో /-ము, -ఋ, - ండ్రు, -రు, -లు/ అనే సపదాంశాలు బహువచనంలో కనిపిస్తాయి.

### 3.4.1.1 -ము

ఈ సపదాంశం సార్వనామిక రూపాలలో మాత్రమే వస్తుంది.

ఉత్తమపురుష:

మే-ము (1:1949, 1:2447, 1:14007)
ఏ-ము (2:1227, 3:144, 3:6028, 3:6107, 4:1255)
మన-ము (1:2361, 1:2469)

**ఆత్మార్థక సర్వనామం:**

తా-ము(1:1962, 2:3572, 2:4302)

## 3.4.1.2 -ఱు

మనుష్యవాచక (మహన్మహతీ వాచకాల్లోని) గణనీయ సర్వనామాలకూ, సంఖ్యావాచక సర్వనామంలోనూ వస్తుంది.

అంద-ఱు (6:7417)
కొంద-ఱు (6:9112)
ఇద్ద-ఱు(3:3214) (ఏకైకప్ర.)

## 3.4.1.3 - ండ్రు

-డ్రు అనే సంయోజక ప్రత్యయం (inflectional increment) -లు తో అంతమయ్యే మహతీ వాచక నామ ప్రాతిపదికల పై వస్తుంది.

| | |
|---|---|
| కోడలు | కోడండ్రు(1:5763) |
| జవరాలు | జవరాండ్రు(2:537, 2:8411) |
| ఇల్లాలు | ఇల్లాండ్రు(2:4206, 2:7807) |

## 3.4.1.4 -రు

-రు మనుష్యవాచక సర్వనామాల్లో, ఏకార్థ మనుష్య సంఖ్యావాచక రూపంలో- రు, ర వర్ణాలు పరమైనపుడు వాటితో విభాషగా బిందుపూర్వక డకారంతో కలిసీ రావటం కనిపిస్తుంది.

| | |
|---|---|
| నీవు | మీరు(1:2451) |
| వాఁడు | వారు(1:2545) |
| వీడు | వీరు(2:2603) |
| ఒకడు | ఒకరు(3:5577) |

ఎనమండ్రు (1:3070, 1:945, 6:823)

"బాలుఁడు" అనే ఏకవచన నామంపై బహువచన ప్రత్యయం '-లు' చేరినపుడు అది 'రు'గా మారుతుంది. శ్రీరామాయణంలో అలా 'రు'గాగమం రాని రూపం ఒకటి కనిపిస్తోంది.

"బాలులును జ్వరితులు నింతులును గోచరింపఁ"(2:4512)

## 3.4.1.5 -లు

మహ దమహ త్మహతీతరామహద్భేదాలతో నిమిత్తం లేకుండా -లు అనే బహువచన ప్రత్యయం అన్ని నామాలపై చేరుతుంది. -లు ప్రత్యయం చేరేపుడు ప్రాతిపదికలోనూ, ప్రత్యయాలలోనూ కింది సూచించిన విధంగా మార్పులు కనిపిస్తాయి.

### 3.4.1.5.1 ప్రాతిపదికాంత ఇత్వం ఉత్వంగా మారటం

బహువచన ప్రత్యయమైన '-లు' పరమైనపుడు ప్రాతిపదికాంత ఇత్వం ఉత్వంగా మారుతుంది. ("ఇత్తునకు బహువచనంబు పరంబగునపు డుత్వం బగు" (బాలవ్యా. తత్సమ.:45))

హరి+లు=హరులు(2:8945)

గిరి+లు=గిరులు(2:10734)

కవి+లు=కవులు(6:9271)

కామిని+లు=కామినులు(2:1675, 2:8383)

భామిని+లు=భామినులు(2:3876, 2:6471)

చెలి+లు=చెలులు(2:3577)

సిరి+లు=సిరులు(4:810)

ప్రాతిపదికాంత ఉత్వం ఒక్కొక్క సందర్భంలో లోపిస్తుంది.

పోఁడి+లు=పోండి+లు=పోండులు=పోండ్లు(1:1100)

బోఁటి+లు=బోంటి+లు=బోంటులు=బోంట్లు(2:6454)

తపరకరణంచేత దీర్ఘీకారానికి ఉత్వం లేదు.(బాలవ్యా. తత్సమ.:45)

శ్రీ-లు=శ్రీలు(1:2180)

స్త్రీ-లు=స్త్రీలు(6:9128 తర్వాతి వచనంలో)

మరికొన్ని ప్రాతిపదికాంతాలలోని దీర్ఘీకారానికి బహువచన ప్రత్యయం -లు పరమైనపుడు ఉత్వం లోపించటం లేదు.

దివిటీ+లు=దివిటీలు(5:4125)

### 3.4.1.5.2 ఉపోత్తమ ఇత్వం ఉత్వంగా మారటం

"రలడోపధన వార్థాదుల యుపోత్తమేత్వంబున కుత్వంబు గలుగదు" (బాలవ్యా. తత్సమ.:47) అని బాలవ్యాకర్త ఉపోత్తమ ఇత్వం (త్ర్యక్షర పదాలలోని ఇకారం) ఉత్వంగా మారదని సూత్రించాడు. శ్రీరామాయణం కావ్యభాషలో మార్పు జరిగిన రూపాలు లేవు. మార్పు జరగని రూపం మాత్రం శ్రీరామాయణంలో ఒకటి ఉంది.

పందిరి+లు=పందిరులు(2:7665) (ఏకైకప్ర.)

"చలి పందిరులు జలా-శయము లేర్పఱచి"

### 3.4.1.5.3 ప్రాతిపదికాంత ఉత్వం లోపించటం

'-లు' అనే బహువచన ప్రత్యయం పరమైనపుడు ప్రాతిపదికాంత ట,డల మీది ఉత్వం వికల్పంగా లోపిస్తుంది.

పండు+లు=పండ్లు(1:2271, 3:1601)

ఏఁడు+లు=ఏండ్లు(1:3669)

దిండు+లు=దిండ్లు(2:8448)

చెట్టు+లు=చెట్లు(3:1100, 4:731, 6:9321)

ఎట్టు+లు=ఎట్లు(3:2483, 3:2783)

### 3.4.1.5.4 మూర్ధన్య ళకారం ఆదేశంగా రావటం

"బహువచనశ్లిష్టంబులయి యద్విరుక్తంబు లయిన డకార లకారంబుల కలఘు లకారంబు నిత్యంబుగ నగు" (బాలవ్యా. ఆచ్ఛిక.:14) కానీ, శ్రీరామాయణం కావ్యభాషలో బహువచన అద్విరుక్త ల-డలకు అలఘులకారం నిత్యంగా రాని రూపాలు కూడా కనిపిస్తున్నాయి. -రకారం ఉపధగాగల అమహద్వాచక ప్రాతిపదిల చివరి అక్షరానికికూడా ఇదేవిధంగా మూర్ధన్య ళకారాదేశం వికల్పంగా రావటం కనిపిస్తోంది. ("బహువచనము పరంబగునపుడు డసంయుక్తంబులయి యుదంతంబు లయిన డ-ల-ర-ల కలఘు లకారంబు బహుళంబుగా నగు" (బాలవ్యా.ఆచ్ఛిక.:13))

-డకారం ఉపధగాగల నామాలు:

అంగడి+లు=అంగళ్ళు(1:4975, 2:258)

నాడు+లు=నాళ్ళు(2:6169, 4:3009)

ముడి+లు=ముళ్ళు(1:485, 2:8028)

సావడి+లు=సావళ్ళు(1:859)

కావడి+లు=కావళ్ళు(1:860)

(నెత్తురు)జడి+లు=(నెత్తురు)జళ్ళు(1:2598)

గూడు+లు=గూళ్ళు(1:2887)

త్రాడు+లు=త్రాళ్ళు(1:3966, 2:1406)

గుడి+లు=గుళ్ళు(2:5300)

పొడి+లు=పొళ్ళు(2:8101)

లేడి+లు=లేళ్ళు(2:8599)

మూర్ధన్య ళకారాదేశం రాని రూపాలు:

'-డకారం' (డ్+అ) మీద 'అ' ఉన్నపుడు:

గోడ+లు=గోడలు(2:1795, 2:8330)

పావడ+లు=పావడలు(2:8440)

దండ+లు=దండలు(3:1300)

జడ+లు=జడలు(3:1497)

నీడ+లు=నీడలు(3:2008)

కండ+లు=కండలు(3:3142, 3:5461)

తొడ+లు=తొడలు(3:3868)

కొండ+లు=కొండలు(4:935, 4:3079)

ఎండ+లు=ఎండలు(4:2732)

'-డకారం' మీద 'ఇ' ఉన్నపుడు:

సావడి+లు=సావడులు(2:9123)

సుడి+లు=సుడులు(5:2645)

జడి+లు=జడులు(6:7838) (పువ్వుజడులు)

'-డకారం' మీద 'ఉ' ఉన్నపుడు:

గూడు+లు=గూడులు(2:10653)
బీడు+లు=బీడులు(3:5506)
కరుడు+లు=కరుడులు(4:234)
గుండు+లు=గుండులు(6:5548)

'-లకారం' ఉపధగాగల నామాలు:

అంబలి+లు=అంబళ్ళు(1:1394)
వ్రేలు+లు=వ్రేళ్ళు(2:10603)
కాలు+లు=కాళ్ళు(1:3523, 1:4214)
ముదుసలి+లు=ముదుసళ్ళు(2:5025)
తోడేలు+లు=తోడేళ్ళు(3:60)
తేలు+లు=తేళ్ళు(5:719)

లకారం ఉపధగా ఉండి, అది మూర్ధన్యంగా మారినపుడు ఏకవచనంలోనే ఉన్న రూపం:

ఒడలు+లు=ఒళ్ళు (6:12030)

మూర్ధన్య 'ళకారం' రాని రూపాలు:

చిల్లు+లు=చిల్లులు(6:11043)
తల+లు=తలలు(3:3088, 3:4737, 5:5972)

'-రకారం' ఉపధగా గల నామాలు:

-రకారంమీది 'ఉకారం' ఉన్నపుడు దానికి పరమైన బహువచన ప్రత్యయం '-లు' మూర్ధన్య 'ళకారం'గా మారిన రూపాలు కనిపిస్తున్నాయి.

నీరు+లు=నీళ్ళు(2:3377)
వేరు+లు=వేళ్ళు(1:5501, 4:266)

గోరు+లు=గోళ్ళు(3:4385, 3:4458, 5:3238)

మూర్ధన్య 'ళకారం' రాని రూపాలు:

-రకారంమీద 'ఇకారం' ఉన్నపుడు దానికి పరమైన బహువచన ప్రత్యయం '-లు' సాధారణంగా మూర్ధన్య ళకారంగా మారటంలేదు.

బిత్తరి+లు=బిత్తరులు(6:10933)
తలవరి+లు=తలారి+లు=తలారులు=తలార్లు(2:7870)
సిరి+లు=సిరులు(4:810, 6:732)

## 3.4.1.5.5 'ండ్' ఆదేశంగా రావటం:

విల్లు, కన్ను మొదలైన నామాలకు బహువచన ప్రత్యయమైన '-లు' పరమైనపుడు '- ండ్' ఆదేశంగా రావటం కనిపిస్తోంది. (బాలవ్యా. ఆచ్ఛిక.:16) ఈ రూపాలకు మూర్ధన్య ళకారం ఆదేశంగా వచ్చిన రూపాలు *శ్రీరామాయణం*లో లేవు.

విల్లు+లు=విండ్లు(1:3600, 1:5507)
కన్ను+లు=కండ్లు(6:4790, 6:5549)

## 3.4.1.5.6 యకారానికి తకారాదేశం+బహువచన ప్రత్యయం

ప్రాతిపదికాంత యకారానికి తకారాదేశం వచ్చిన రూపం *శ్రీరామాయణం*లో ఒకే ఒక్కటి కనిపిస్తున్నది.

చేయి+లు=చేతులు(1,712, 1:2027, 1:2295, 1:2299, 1:3539)

## 3.4.1.5.7 బహువచన ప్రత్యయమైన '-లు' పరమైనపుడు ప్రాతిపదికాంత అక్షరానికి లోపం రావటం:

బహువచన ప్రత్యయమైన '-లు' పరమైనపుడు ప్రాతిపదికాంత అక్షరానికి లోపం వచ్చిన ఉదాహరణలు *శ్రీరామాయణం* కావ్యంలో ఉన్నాయి.

("బహువచనంబు పరంబగునపుడు రేయి ప్రభృతుల తుదియక్షరంబు లోపించు" బాలవ్యా. ఆచ్ఛిక.:21)

రేయి+లు=రేలు(3:2546) (ఏకైకప్ర.)

వేయి+లు=వేలు(3:2925, 3:3134)

### 3.4.1.5.8 ప్రాతిపదికాంత అక్షరానికి 'కు' ఆదేశంగా రావటం:

బహువచన ప్రత్యయమైన '-లు' పరమైనపుడు ప్రాతిపదికాంత అక్షరానికి 'కు' ఆదేశంగా వచ్చిన రూపాలు *శ్రీరామాయణం* కావ్యంలో కనిపిస్తున్నాయి. ("కలన్వాదుల నువర్ణమునకు కుజ్జగు;బహువచనము పరంబగునపుడు నిత్యముగా నగు" బాలవ్యా. ఆచ్ఛిక.:18) అయితే; ఈ ఆదేశం వికల్పంగా వచ్చిన రూపం ఒకటి ఈ కావ్యంలో కనిపిస్తోంది.

మ్రాను+లు=మ్రాకులు(2:504)=ఆదేశం వచ్చిన రూపం

మ్రాను+లు=మ్రానులు(3:5873)=ఆదేశం రాని రూపం

### 3.4.1.5.9 ప్రాతిపదికాంత ముకారానికి లోపం, తత్పూర్వ స్వరానికి దీర్ఘం రావటం:

బహువచన ప్రత్యయం '-లు' పరమైనపుడు ప్రాతిపదికాంత ముకారానికి లోపం, తత్పూర్వ స్వరానికి దీర్ఘం వికల్పంగా రావటం కనిపిస్తోంది.

-లోపం వచ్చిన రూపాలు:

వేసము+లు=వేసాలు(2:1514)=ఏకైకప్ర.

చుట్టము+లు=చుట్టాలు(1:194)=ఏకైకప్ర.

-లోపం రాని రూపాలు:

కరము+లు=కరములు(1:1532, 5:3419)

ఉంగరము+లు=ఉంగరములు(6:1117)

చామరము+లు=చామరములు(6:167)

శరము+లు=శరములు(6:522, 6:932)

వరము+లు=వరములు(6:7042)

మోసము+లు=మోసములు(6:1308, 6:1479)

మీసము+లు=మీసములు(6:8918, 6:43)

ప్రాతిపదికాంత ముకారానికి లోపంవచ్చి తత్పూర్వ స్వరానికి దీర్ఘం రాని రూపం ఒకటి శ్రీరామాయణంలో కనిపిస్తోంది.

మీసము+లు=మీసలు(1:1207)

"మీసలు మొలవని-మెచ్చుల వయసు"

## 3.4.2 ఏక, బహువచన రూపాలు: ప్రయోగ విశేషాలు

### 3.4.2.1 ద్విగుణిత బహువచనాలు (double plurals):

వారలు: "తక్కు వారలును కొం-త రచింత్రుగాఁత" (1:52)

"తెలుప వారలు ప్రమో-దించి యిట్లనిరి" (1:146)

వీరలు: "వీరలు మీరలు-వినుఁడంచుఁబలికె" (1:4766)

"... వీరలు వచ్చి-యున్నారటంచు" (2:10520)

మీరలు : "వీరలు మీరలు-వినుఁడంచుఁబలికె" (1:4766)

"భావించి మీరలు-ప్రతిచింత సేయ" (1:1063)

### 3.4.2.2 నిత్య బహువచనాంతాలు

అందఱు(6:7417, 6:7917)

ఎందఱు(6:1135)

కొందఱు(6:9112)

కురులు(2:1139, 3:2886)

సేసలు(1:5374, 1:5753)

ముంగురులు(4:132)

## 3.4.2.3 నిత్యైక వచనాంతాలు

"దేశ్యమునంద క్కడాదులు నిత్యైక వచనాంతములు" (ప్రౌఢవ్యా. శబ్ద.:28)

అక్కడ (2:8637)
ఇక్కడ(6:8720)
ఎక్కడ(3:967)
ఇరులు(4:2931)
కేలు(4:3151, 5:196)
అచ్చట(4:2547)
ఇచ్చట(5:1343)
ఎచ్చట(3:775)

### 3.4.2.3.1 లోహవాచక శబ్దాలు

(చూ. ప్రౌఢవ్యా.శబ్ద.:31)

ఇనుము(6:6069)
కంచు(1:5243)
వెండి(3:3449)
పసిఁడి(5:4217)
బంగారము(3:2980)

### 3.4.2.3.2 సంభార వాచక శబ్దాలు

(చూ. ప్రౌఢవ్యా.శబ్ద.30)

గోధుమ (2:8500)
"... గోధుమ నేతి"

పసుపు (6:10703)
"పసుపున శాస్త్రోక్త-పద్ధతి..."

పాలు (6:11111)
"పాలు నీరును నేరు-పఱచు హంసముల"

పెరుగు(6:5502)

"...మీగడ-పెరుగు కజ్జములు"

## 3.5 మాన్యత (honour)

నామవాచకంపై లింగ, వచనప్రత్యయాలు చేరినట్టుగా మాన్యతావాచక ప్రత్యయాలు కూడా చేరతాయి. కాబట్టి మాన్యతను ఒక వ్యాకరణ వర్గం (grammatical category)గా గ్రహించాలి. శ్రీరామాయణం కావ్యంలో -గారు, -వారు, -వారలు, -ఈయన, -ఆయన అనే రూపాలు మాన్యతలో ప్రయుక్తమయ్యాయి.

### 3.5.1 -గారు:

"జనక మహారజ-చంద్రులంగారు"(1:4909)

"తరుణీ! తమ్ములుగారు-తనయులుసుమ్ము"(2:2924)

### 3.5.2 -వారు:

"ఆ(లా)మేరఁజూప-రాయసములవారు"(1:4906)

### 3.5.3 -వారలు:

"సీమవారలు చూడఁ-జేజిపోకున్నె"(5:1844)

"వారి బుద్ధులు విను-వారలు లేరు"(6:1396)

### 3.5.4 -ఈయన:

"ఈ(నీ)యన సామన్యుఁ-డే త్రిలోకముల"(6:10434)